News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :30 | ఖమ్మం | గురువారం, మార్చి 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా నిధులు
- పంచాయతీ రాజ్ కు భారీగా కేటాయింపులు
- పావు వంత నిధులను కేటాయించిన సర్కారు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం
- ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ అభివృద్ధిపైనా దృష్టి
- పర్యాటకానికి ప్రాధాన్యం.. పరిశ్రమలకు పెద్దపీట
- 6 గ్యారెంటీలకు రూ. 56,084 కోట్లు
- ఇందిరమ్మ ఇండ్లకు 12,571 కోట్లు
- శాసన మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు
- గాంధీ, అంబేడ్కర్, శ్రీశ్రీల మాటలను కోట్ చేస్తూ సాగిన ప్రసంగం



## ఆరు గ్యారెంటీలకు నిధులు ఘనం...

# పల్లెకు పట్టాభిషేకం



### 3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: ఆరు గ్యారెంటీలకు ప్రాధన్యం ఇస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసే దిశగా రాష్ట్ర బడ్జెట్ ఆవిష్కృతమైంది. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం 3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ఇవాళ డిప్యూటీ సీఎం శాసన సభ ముందుంచారు. ఆరుగ్యారెంటీల్లోని తొమ్మిది ఉప అంశాలకు సంబంధించి రూ. 56,084 కోట్లు కేటాయించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లకోసం 12,571 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయానికి పెద్ద పీట వేయడం విశేషం. వ్యవసాయ రంగానికి 24,239 కోట్లు కేటాయించారు. రైతు భరోసా కోసం 18 వేల కోట్లను కేటాయించింది ప్రభుత్వం. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక శాఖకు కూడా 1,674 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అలాగే పంచాయతీరాజ్ శాఖకు అత్యధికంగా 31,605 కోట్లను కేటాయించింది. మొత్తంగా పల్లెలకు 75 వేల 718 కోట్ల రూపాయలను బడ్జెట్ లో కేటాయించడం విశేషం. మొత్తం బడ్జెట్ లో దాదాపుగా పావు వంతు మొత్తాన్ని సర్కారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికే కేటాయించింది. వీటితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, చేనేత కారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చింది.

వివరాలు 2లో..

## తెలంగాణ బడ్జెట్ లో ఏ రంగానికి ఎంతంటే..?

వ్యవసాయ శాఖకు - రూ.24,439 కోట్లు
పశుసంవర్థక శాఖకు - రూ.1,674 కోట్లు
నీటిపారుదల - రూ.23,373 కోట్లు
అడవులు-పర్యావరణం - రూ.1,023 కోట్లు
రైతు భరోసా - రూ.18 వేల కోట్లు
వైద్యారోగ్యం - రూ.12,393 కోట్లు
విద్యుత్ - రూ.21,221 కోట్లు
ఉపాధి కల్పన - రూ.900 కోట్లు
విద్య - రూ.23,108 కోట్లు
ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు
పారిశ్రామిక రంగం - రూ.3,525 కోట్లు
పౌర సరఫరాల శాఖ - రూ.5,734 కోట్లు
హెూంశాఖ - రూ.10,188 కోట్లు
శాంతిభద్రతలు - రూ.10,188 కోట్లు
ఆర్ అడ్ బీ - రూ.5,907 కోట్లుం

### వివిధ శాఖలకు..

పర్యాటక రంగం - రూ.775 కోట్లు
పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - రూ.31,605 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి - రూ.17,677 కోట్లు
హైదరాబాద్ సిటీ డెవలప్మెంట్ - రూ.150 కోట్లు
చేనేత - రూ.371 కోట్లు, ఐటీ - రూ.774 కోట్లు
సాంస్కృతిక రంగం - రూ.465 కోట్లు
దేవాదాయ, ధర్మాదాయ శాఖ - రూ.190 కోట్లు
క్రీడలు - రూ.465 కోట్లు

### సంక్షేమం కోసం ఇలా..

స్త్రీ, శిశు సంక్షేమం - రూ.2,861 కోట్లు
మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 2,862 కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం - రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం - రూ.11,405 కోట్లు
మైనార్టీ సంక్షేమం - రూ.3,591 కోట్లు
ఇందిరమ్మ ఇళ్లకు - రూ.22,500 కోట్లు
గృహజ్యోతి, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ కోసం - రూ.3 వేల కోట్లు

## ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ ఉంది

- అబద్ధాలు, అప్పులు, దోపిడీల్లో బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ మించిపోయిందని విమర్శ
- హామీల్లో పది శాతం కూడా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వమని మండిపాటు
- బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందన్న బండి సంజయ్



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా ఉందని కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. అబద్ధాల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మించిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. కేటాయింపులకు, ఆచరణకు పొంతన లేని బడ్జెట్ ఇది అని విమర్శించారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం కనీసం పది శాతం హామీలను కూడా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు.

వివరాలు 2లో..

## పేదలనే కాదు.. పెద్దలనూ తాకి చూడండి

- వారి అక్రమ నిర్మాణాలనూ కూల్చండి
- సంపన్నులకు ప్రత్యేక చట్టాలున్నాయా?
- హైడ్రాను ఉద్దేశించి హైకోర్టు వ్యాఖ్యలు

నీటి వనరులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ పేరుతో పేదలకు చెందిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో సరిపెట్టడం కాదని.. పెద్దలనూ తాకి చూడాలని హైడ్రాను ఉద్దేశించి హైకోర్టు బుధవారం వ్యాఖ్యలు చేసింది. సంపన్నులకు ఏమైనా ప్రత్యేక చట్టాలున్నాయా అని నిలదీసింది. 'పేదలకు వర్తించే చట్టాలు పెద్దలకు వర్తించవా? ముసికివాడల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి పత్రికల్లో ఫొటోలు వేయించుకోవడం కాదు.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని సంపన్నుల ఆక్రమణ లనూ తొలగించినపుడే ప్రజాప్రయోజనాలను

వివరాలు 2లో..




## సునీతా విలియమ్స్... అంతరిక్షమే ఇల్లు, ధైర్యమే ఊపిరి!



- 9 నెలలుగా అంతరిక్షంలోనే ఉన్న సునీతా విలియమ్స్
- ఇన్నాళ్లకు భూమికి తిరిగి రాక
- సునీత గురించి తామేమీ ఆందోళన చెందలేదన్న కుటుంబ సభ్యులు
- ఆమెకు ఏది ఇష్టమైతే తమకు కూడా అదే ఇష్టమని వెల్లడి

వివరాలు 2లో..

## స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం

- విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు నిధులు తీసుకోవడంపై ఆడిట్ శాఖ అభ్యంతరం
- వాహన అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం
- సీఎంవో అదనపు కార్యదర్శి హెూదాలో రూ.61 లక్షలు తీసుకున్న స్మితా సబర్వాల్

వివరాలు 2లో..



## హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా కార్యాలయం

### 2 వేల ఉద్యోగావకాశాలు

వివరాలు 2లో..

### సీఎం సమక్షంలో సంస్థ ఒప్పందం



అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డొనాల్డ్స్ రాష్ట్ర ప్రభుత్వంతో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ 'గ్లోబల్ ఇండియా ఆఫీస్'ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. 2,000 మంది ఉద్యోగులతో కార్యాలయాన్ని త్వరలో ప్రారంభించనుంది. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో బుధవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సంస్థ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీ, సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి

## ప్రగతి రథానికి పంక్చర్ వేశారు...

### తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన కేటీఆర్



- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి పేకమేడలా కూల్చిందని విమర్శ
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నామన్న కేటీఆర్
- ఢిల్లీకి మూటలు పంపించడానికి ఉపయోగపడేలా ఉందని చురక

వివరాలు 2లో..

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

- శాసనసభలో వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి
- ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం
- రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చినట్లు వెల్లడి

వివరాలు 2లో..

# ఆరు గ్యారెంటీలకు నిధులు ఘనం.. పల్లెకు పట్టాభిషేకం

**హైదరాబాద్, ఫ్యూచర్ సిటీలపైనా దృష్టి**

హైదరాబాద్ అభివృద్ధి కోసం ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణం, రోడ్ల విస్తరణకు టాప్ ప్రయార్టీ ఇస్తోంది. సిటీకి 2050 లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు తెలిపింది. ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక శ్రద్ధం పెట్టిన ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక డెవలప్ మెంట్ అథారిటీని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. యావత్ ప్రపంచాన్ని ఆకర్షించడమే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ అథారిటీ కి 100 కోట్లు కేటాయిస్తున్నట్టు వివరించింది. పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తూ గోదావరి, కృష్ణ నదులపై లాంచీలు, జెట్టీలు ప్రవేశపెడతామని తెలిపారు. వీటితో పాటు పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని వివరించారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యం**

విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు డిప్యూటీ సీఎం చెప్పారు. యూనివర్సిటీల అభివృద్ధికి రూ. 500 కోట్లు, ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు 2,900 కోట్లు కేటాయిస్తున్నట్టు వివరించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద గతంలో 5 లక్షల వరకు బీమా కల్పించే వారని దానిని రూ. 10 లక్షలకు పెంచినట్టు డిప్యూటీ సీఎం వివరించారు.

**58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్.. 11 వేల 600 కోట్ల నిధులు**

తెలంగాణ బడ్జెట్ కు విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది ప్రభుత్వం. ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించటంతోపాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకురాబోతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క. తెలంగాణలో 58 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం, నిర్వహణ కోసం 11 వేల 600 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇది చారిత్రాత్మకం అని ప్రకటించిన మంత్రి భట్టి.. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను 20 నుంచి 25 ఎకరాల్లో విస్తీర్ణంలో నిర్మించనున్నట్లు ప్రకటించారాయన. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా విద్యను అందించే విధంగా వీటిని ఆధునిక వసతులు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారాయన. ఆడిటోరియాలు, డైనింగ్ హాల్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, క్రీడా మైదానాలు, క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్ వంటి సదుపాయాలు ఈ స్కూల్స్ లో ఉంటాయన్నారు. పాఠశాల ఆవరణలోనే టీచర్లు, ఇతర ఇబ్బంది ఉండే విధంగా వాళ్లకు క్వార్టర్స్ కూడా నిర్మిస్తున్నట్లు వెల్లడించారాయన. ఈ స్కూళ్లలో విద్యుత్ కోసం సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారాయన. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం ఇస్తారని.. కాంపిటీషన్ కు తగ్గట్టు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు పిల్లలకు సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.

**పేదల బడ్జెట్ ప్రవేశపెట్టాం: భట్టి విక్రమార్క**

తెలం గాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని అన్నారు. బడ్జెట్‌లో విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని ఆయన తెలిపారు. ఎకరాకు రైతు భరోసా రూ. 12 వేలు, రైతు కూలీలకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రూ. 12 వేలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుమారు 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3 అభ్యర్థులకు నియామక పత్రాలు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన వివరించారు. యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది రెండు చీరలు ఇస్తామని తెలిపారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటోందని ఆయన వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థ భ్రష్టు పట్టిందని విమర్శించారు.

# ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

:రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాల యాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు-2025ను మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకురావడం జరిగింది. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం. బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని అనుకున్నప్పుడు... కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని
కోరడం జరిగింది. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ గా గుర్తించాలని కోరడం జరిగింది. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# సునీతా విలియమ్స్... అంతరిక్షమే ఇల్లు, ధైర్యమే ఊపిరి!

అనూహ్య రీతిలో అంతరిక్ష కేంద్రంలో 9 నెలల పాటు చిక్కుకుపోయి, ఇన్నాళ్లకు భూమ్మీదకు అడుగుపెట్టిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ పేరు ఎక్కడ చూసినా మార్మోగిపోతోంది. ఎంతో గుండె నిబ్బరంతో ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో గడిపిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అనడంలో సందేహం లేదు. ఐఎస్ఎస్ నుంచి గతేడాదే తిరిగి రావాల్సి ఉన్నా, వ్యోమనౌకలో సాంకేతిక లోపంతో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ రోదసిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తాజాగా క్రూ-10 రాకతో వారు ఐఎస్ఎస్ నుంచి వీడ్కోలు తీసుకుని భూమి పైకి చేరుకున్నారు. కాగా సునీత గురించి ఆమె కుటుంబ సభ్యులు ఏమంటున్నారో ఓసారి చూద్దాం. సునీతా విలియమ్స్‌కు అంతరిక్ష కేంద్రమే ఒక ఇల్లు వంటిదని, ధైర్యమే ఆమెకు ఊపిరి అని చెబుతున్నారు. ఆమె తమకు ఇన్నాళ్ల పాటు దూరంగా ఉన్నప్పటికీ, తనకు ఇష్టమైన పని చేస్తుండడంతో తామేమీ ఆందోళన చెందడంలేదని అంటున్నారు. ఆమెకు ఏది ఇష్టమైతే తమకు కూడా అదే ఇష్టమని స్పష్టం చేశారు. సునీత తండ్రి దీపక్ పాండ్యా, తల్లి ఉర్సులిన్ బోనీ పాండ్యా. వీరికి ముగ్గురు సంతానం కాగా, సునీత చిన్నది. ఆమెకు జె. థామస్ అనే అన్నయ్య, దీనా ఆనంద్ అనే అక్క ఉన్నారు. అమెరికాలో జన్మించిన సునీత అక్కడే చదువుకుంది. ఆ తరువాత ఆమె తండ్రి దీపక్ పాండ్యా ప్రోత్సాహంతో అమెరికన్ నేవీలో చేరారు. నేవీలో పనిచేస్తున్న సమయంలోనే మైఖేల్ జె. విలియమ్స్‌తో ఆమెకు పరిచయం ఏర్పడి అది స్నేహంగా మారింది. వీరిద్దరూ వివాహం చేసుకుని 20 ఏళ్లుగా కలిసి జీవిస్తున్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్ శివారులో వారు నివాసం ఉంటున్నారు. పిల్లలు లేని ఈ జంట ఒక అమ్మాయిని దత్తత తీసుకోవాలని అనుకుంటున్నారు. సునీతకు గార్ఫీ అనే పెంపుడు కుక్క అంటే చాలా ఇష్టం. ఆమె తరచుగా గార్ఫీతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటారు. 2006లో మొదటిసారిగా ఆమె తనతో పాటు భగవద్గీతను అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లారు. 2012లో ఓం చిహ్నం తీసుకెళ్లినట్టు చెప్పిన ఆమె, గణేశ్ విగ్రహాన్ని కూడా ఎప్పుడూ తనతో ఉంచుకుంటారట. సునీత మత విశ్వాసాలకు భర్త విలియమ్స్ మద్దతు ఇస్తారు.

సునీత తల్లి బోనీ పాండ్యా మాట్లాడుతూ, సునీత ఎక్కువ కాలం అంతరిక్షంలో ఉండటం గురించి తమకు ఎలాంటి ఆందోళన లేదని చెప్పారు. ఆమె తన విధి నిర్వహణలో భాగంగా కష్టపడి పనిచేస్తుందని అన్నారు. కూతురు తమ నుంచి చాలా కాలం దూరంగా ఉండటం మొదట్లో కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు అలవాటైందని ఆమె తెలిపారు.

సునీత తనకిష్టమైన పని చేస్తుంటే తాను బాధపడాల్సిన అవసరం లేదని, ఆమె తన ప్రయత్నాల్లో సంతోషంగా ఉందని బోనీ పాండ్యా అన్నారు. సునీతకు ప్రత్యేకించి ఎటువంటి సలహాలు ఇవ్వనని, ఎందుకంటే ఆమెకు ఏం చేయాలో బాగా తెలుసని ఆమె చెప్పారు.

# హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా కార్యాలయం

- మొదటి పేజి తరువాయి

సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టుబడుల ఒప్పందం చేసుకుంది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సంస్థ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై అండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండియా హెడ్ దేశాంత కైలా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..'మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు రావడం హర్షణీయం. ఇందుకోసం పలు రాష్ట్రాలు పోటీపడుతున్న సందర్భంలో సంస్థ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకోవడం చాలా గర్వంగా ఉంది. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తాం. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి పలు కార్యక్రమాలను చేపట్టింది. సంస్థకు అవసరమైన శిక్షణను అందించడానికి, నిపుణులైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలి. యూనివర్సిటీని 'స్కిల్స్ జోన్'గా ఉపయోగించుకొని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీసులోనే కాకుండా, దేశ విదేశాల్లో మీ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగావకాశాలు కల్పించాలి. మెక్ డొనాల్డ్స్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలి' అని పేర్కొన్నారు. మెక్ డొనాల్డ్స్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్‌కీ మాట్లాడుతూ..బెంగళూరు లాంటి ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు మెరుగైన మౌలిక

సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని, అందుకే హైదరాబాద్‌ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్‌గా ఎంచుకున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా మెక్ డొనాల్డ్స్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, తెలంగాణలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఆయన ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 38 మెక్‌డొనాల్డ్స్ అవుట్ లెట్లున్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త అవుట్ లెట్లను విస్తరించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

# రేషన్ కార్డు పాపులారిటీ కార్డ్‌గా మారింది ..సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



రేషన్ వ్యవస్థపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. సబ్సిడీతో పేదలకు నిత్యావసరాలు సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ ఉద్దేశించబడిన లబ్దిదారులకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. రేషన్ కార్డు ఇప్పుడు పాపులారిటీ కార్డుగా మారింది. పేరుకు మాత్రమే రాష్ట్రాలు రేషన్ కార్డులు జారీ చేస్తున్నాయి.. సబ్సిడీలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. ఇన్ని రేషన్ కార్డులు జారీ చేశామని చెప్పుకునే రాష్ట్రాలు రేషన్ కార్డులను ఆప్టిక్స్ కోసం ఉపయోగిస్తున్నాయని జస్టిస్ సూర్యకాంత్ , ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నమోదైన సుమోటో కేసును విచారిస్తున్న సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. బుధవారం (మార్చి 19) ఈకేసు జస్టిస్ సూర్యకాంత్ , ఎన్ కోటీశ్వర్ సింగ్ లతో కూడి బెంచ్ ముందుకు విచారణకు వచ్చింది. కరోనా టైంలో అనేక మంది వలస కార్మికులు రేషన్ ప్రయోజనాలను పొందలేకపోయారని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. రేషన్ సరఫరాలకు అర్హులు కాని ఇతరులు రేషన్ కార్డులను దుర్వినియోగం చేయడంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది నిజమైన సమస్య ..పేదలు అర్హులైన రేషన్ పొందేలా చర్యలు తీసుకోవాలని కోర్టు పేర్కొంది.

## మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు

:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయన తనకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం చేయాలని బలంగా సంకల్పించానని, అందరితో సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించామని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకించే సాహసం ఎవరూ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తాను చెప్పానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రానికి తీర్మానం పంపించాలని కోరామని ఆయన అన్నారు. తీర్మానం ప్రవేశపెడితే తనతో పాటు సండ్ర వెంకటవీరయ్య, సంపత్‌లను సభ నుండి బహిష్కరించారని ఆయన తెలిపారు. తాము పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో అప్పట్లో సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పి ఏనాడూ తీసుకువెళ్లలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

**త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్**

త్వరలో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పిల్లలను కోచింగ్‌లకు సన్నద్ధం చేయాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విదేశాలకు కూడా పంపించాలని ఆయన అన్నారు. ఎల్లప్పుడూ మన ఊర్లోనే, మన ఇళ్లలోనే ఉండకుండా విదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

## ప్రగతి రథానికి పంక్చర్ వేశారు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి పేకమేడలా కూల్చేస్తుందని విమర్శించారు. ఈ బడ్జెట్ ద్వారా పదేళ్ల ప్రగతి చక్రానికి పంక్చర్ చేశారని విమర్శించారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.**

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, ఈ బడ్జెట్ పేదల కష్టాలను తీర్చే విధంగా లేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపించడానికి ఉపయోగపడేలా బడ్జెట్ ఉందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలను బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ జరిగిందో లేదో కాంగ్రెస్ నాయకులకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీకి సంబంధించి అంకెలు ఎందుకు మారాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.

## స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం

తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటీసులు జారీ చేయడానికి సిద్ధమైంది. విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై ఆడిట్ శాఖ అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆమెకు నోటీసులు ఇవ్వాలని విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. వాహన అద్దె కింద తీసుకున్న నిధులను తిరిగి చెల్లించాలని రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. 2016 నుంచి 2024 మార్చి మధ్య కాలంలో సీఎంవో అదనపు కార్యదర్శి హోదాలో ఆమె 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ ఉంది

- మొదటి పేజి తరువాయి

ఇదొక అసమర్థ ప్రభుత్వమని ఘాటుగా వ్యాఖ్యానించారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదని ఆయన అన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు దారుణంగా ఉన్నాయని విమర్శించారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందని బండి సంజయ్ పెదవి విరిచారు.

**రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా ఉంది: కూనంనేని సాంబశివరావు**

రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి వాటా వెళ్లడమే తప్ప కేంద్రం నుంచి నిధులు రావడం లేదని విమర్శించారు. రూ. 6 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినా హామీలను నెరవేర్చే పరిస్థితి మాత్రం కనిపించడం లేదని అన్నారు. ఖర్చు పెట్టకుండా ఆదాయం వచ్చే రంగాలను అన్వేషించాలని ఆయన అన్నారు. జనాభాలో సగం మందికి బడ్జెట్ ఫలాలు అందేలా లేవని అన్నారు.

## పేదలనే కాదు.. పెద్దలనూ తాకి చూడండి

- మొదటి పేజి తరువాయి

పరిరక్షించినట్లవుతుంది' అని పేర్కొంది. మీరాలం చెరువులో నిర్మాణాలకు సంబంధించి ఉమ్మడి సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలుంటే తొలగింపునకు చర్యలు తీసుకోవచ్చంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని 329/1, 329/2, 329/3 సర్వే నంబర్లలో ఉన్న 6.10 ఎకరాల స్థలానికి సంబంధించి అక్రమ నిర్మాణాలంటూ తహసీల్దార్ జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ షామ్స్ ఫాతిమాఖాన్, మరొకరు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ వక్ఫ్ బోర్డు సీఈవో రాసిన లేఖ ఆధారంగా వాల్టా చట్టం కింద తహసీల్దార్ నోటీసులు ఇవ్వడం చెల్లదని, తహసీల్దార్‌కు ఆ అధికారం లేదన్నారు. ఆ స్థలం వక్ఫ్ బోర్డుకు చెందినదైతే సీఈవో చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మీరాలం చెరువు ఆక్రమణలపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైందని, ఈ పిటిషన్‌లోని ఉత్తర్వుల ప్రకారం ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. ఒకప్పుడు హైదరాబాద్ సరస్సుల నగరం (సిటీ ఆఫ్ లేక్స్)గా ఉండేదని, అప్పుడు 2,200 చెరువులుండగా ప్రస్తుతం 180 కూడా లేవన్నారు. చెరువుల పరిరక్షణకు నిజాం చేపట్టిన చర్యలు బాగున్నాయన్నారు. రెవెన్యూ చట్టం కింద చెరువుల పరిరక్షణ కష్టమని భావించిన నిజాం ప్రత్యేక చట్టం తీసుకువచ్చారన్నారు. ప్రస్తుతం చెరువుల పరిరక్షణకు హైడ్రా చర్యలు తీసుకుంటోందని, మురికివాడల్లోని అక్రమ నిర్మాణాలనే కాకుండా పెద్దలు చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసినపుడే ప్రజలకు మేలు చేసినట్లవుతుందన్నారు. మీరాలం చెరువుకు సంబంధించి పిటిషనర్ అభ్యంతరాలు లేవనెత్తిన నేపథ్యంలో నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అది ప్రభుత్వానికి చెందిన స్థలమని తేలితే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల్లో ఆక్రమణలపై ఇరిగేషన్, వాల్టా, తెలంగాణ రెవెన్యూ చట్టాల కింద చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. అది వక్ఫ్‌బోర్డుదని తేలితే ఆక్రమణల తొలగింపు బాధ్యతలను వక్ఫ్‌బోర్డుకు వదిలేయాలంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



పలమనేరు మార్చి 19 సి కె న్యూస్: విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఏజీఎం సురేష్ తెలిపారు. బిఎస్ రావు మెమోరియల్, జోనల్ క్రీడలు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు, నిర్వహించారు. విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను, మెమెంటోలను ఏ జీఎం సురేష్ అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రాంతీయ ఇన్చార్జీలు చక్రధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సుభాని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పలాభిషేకం

- మండల్ కమిటీ



మార్చ్ 19 ( సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల్ హెడ్ కోటర్స్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొలుపుల రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నకి పాలాభిషేకం చేయడం జరిగింది 30 ఏళ్ల పోరాట ఫలితం ఏ బి సి గా అమలుపరచుకోవడం జరిగింది దానికి మందకృష్ణ మాదిగ అన్న కి కృతజ్ఞతగా పాలాభిషేకం జరపడం జరిగింది. ఆయన పోరాట ఫలితమే ఈరోజు ఏబీసీగా మూడు గ్రూపులుగా ప్రభుత్వం అమలు చేయడం చాలా సంతోషం ఇది కేవలం మందకృష్ణ మాదిగ అన్న వల్లనే సాధ్యమైంది ఈ ఒక క్రెడిట్ మాదిగ అమరవీరులకు అంకితం ఇస్తున్నాం అమరవీరులకు జోహార్ జోహార్

ముఖ్యంగా కొలుపుల రామస్వామి మండల అధ్యక్షుడిగా ఎంతో కృషి చేసినందుకు ఎంఆర్పిఎస్ మండల కమిటీ నాయకులు నీలరాములు శాలువతో సన్మానం చేయడం జరిగింది

ఇందులో పాల్గొన్నవారు కొలుపుల రామస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. బక్క సాయి బాబా, మండల కోశాధికారి. మండల సలహాదారులు కోన్ మండల శంకర్. మండల ఉపాధ్యక్షులు నీల రాములు. రాష్ట్ర నాయకులు మద్దూరు కృష్ణ జిల్లా ఎమ్మెస్పీ అధ్యక్షులు మురళి మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుకునూరు స్వామి మాదిగ, గణేష్, ఉర్య ఆగము, లక్ష్మీనారాయణ, తోట సురేష్, గణేషు, వరిగంటి నరేష్, చిట్టపురం సంజు, యాపర్ల నర్సింలు, తదితరులు పాల్గొనడం జరిగింది

## అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రేస్ తోనే సాధ్యం:

- సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం
- రాచకొండ భార్గవ్




సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మార్చి 19:అన్ని వర్గాలకు సమచిత న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు ఆమోదం చేయడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదించి మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. గత ప్రభుత్వం తుంగలో తొక్కిన కార్పొరేషన్ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే ఒక దృఢ సంకల్పంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేశారు. చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ చేయలేని విధంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించారని అదేవిధంగా ఎస్సీలకు ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్న పోరాటానికి ఈరోజు కేవలం కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని అదేవిధంగా రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఈరోజు యువతకు న్యాయం చేయాలని ఒక దృఢ సంకల్పంతో యువతకు రాష్ట్రంలో 6000 వేల కోట్లు నిధులు విడదల చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ ప్రజలకు న్యాయం జరగాలంటే ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలీకి దిలీప్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నెల్ల గణేష్,గట్టు సాయి సుందర్ యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి పబ్బతి వెంకటేశం, చింతల శివప్రసాద్ ,ఆవుల రాజు ,సామకూర మధు మున్సిపాలిటీ నాయకులు కేతరాజు శ్రీకాంత్,రాచకొండ ప్రవీణ్, సమీర్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్న కళ్ళు లేని కబోది మాజీ ఎమ్మెల్యే

- తాటికొండ రాజయ్య ఖబర్దార్
- ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ .



సీకే న్యూస్ మార్చి 19 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్

స్థానిక ధర్మసాగర్ గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్

దేవాదుల ప్రాజెక్టు సృష్టికర్త స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అంటూ మాట్లాడుతూ ఇది నిజం .స్టేషన్ ఘనపూర్ లోని ఏ గ్రామ వ్యక్తిని అడిగిన పార్టీలకతి తంగా శ్రీహరి అనే చెబుతారు. అప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టులకు బాటలు వేసినారు . బి ఆర్ఎస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యేగ 10 సంవత్సరములు కొనసాగి, బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి, స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధికి ఏమీ చేయకుండా ఉన్నది నీవు కాదా, ఇది జగమెరిగిన సత్యం. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన, రోడ్లు అద్వాన్నంగా ఉండడం, మురుగు కాలువలు బాగు చేయకపోవడం, మీ ఆయాంలో సర్పంచులుగా గెలిచినటువంటి వారు వాళ్ళ సొంత డబ్బులతో పనులు చేయించుకొని చివరికి తమ ప్రాణాలు తీసుకున్నటువంటి వైనం మీ ప్రభుత్వంలో ఉండే ఇది నిజం కాదా. బి ఆర్ఎస్ పార్టీలో అత్యంత నమ్మకంగా రాజకీయంలో ఎదిగిన నాలుగో వ్యక్తినేనని చెప్పుకుంటూ కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ , నాలుగో వాడిగా నేనే అని ప్రగల్బాలు చెపుతూ, ఇది నేను చెప్పిన విషయం కాదు ఆంగ్ల ఛానల్ సర్వే చేయించి చెప్పినప్పటి మాట అంటున్నావ్, కెసిఆర్ కు నమ్మిన బంటు అంటావ్ , బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా స్టేషన్ఘన్పూర్ టికెట్ ఎందుకు ఇవ్వలేదు కెసిఆర్. ఒక దళిత బిడ్డగా తొలి ఉప ముఖ్యమంత్రి పదవి వరిస్తే సద్వినియోగం చేసుకోకుండా, దుర్వినియోగం చేసుకొని, ఎమ్మెల్యేగా శ్రీహరిపై నిందలు వేయడం మానుకోవాలి. బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ నీకు అపాయింట్మెంట్ ఇవ్వనటువంటి పరిస్థితి ,ఆ రోజులలో గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని పట్టుకొని నేను చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటు, నీవు స్టేషన్ఘన్పూర్ ను అభివృద్ధి చేయలేదు, నీకు నమ్మి నిధులు ఇచ్చేవారు లేరు. కేసీఆర్ నీ మీదనే సర్వే చేసి ,నీ ప్రతి కదలికను తాను తెలుసుకుంటూ, నీ కొంటె పనులను, చేస్తున్నటువంటి నీ రిపోర్టులు చూసి ఇతడు పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నాడని, నిన్ను బిఆర్ఎస్ పార్టీ పక్కకు పెట్టింది. అనే నిజాన్ని నీవు మరిచి మాటలు మాట్లాడుతున్నావ్. ఎమ్మెల్యేగా ఉండి నీ పార్టీ కార్యకర్తల దగ్గరే పర్సంటేజీలు తీసుకున్న వ్యక్తివి నీవు కాదా, శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిచి11 నెలల్లోనే స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి వద్ద నుండి 800 కోట్లు తీసుకొని వచ్చిన మాట నిజం కాదా, అట్లే ధర్మసాగర్ మండలానికి 60, 70 కోట్లు హెచ్డిఎఫ్ కింద నిధులను సాంక్షన్ చేశారు. ప్రతి గ్రామ గ్రామాలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నటువంటి శ్రీహరిపై నీవు అలా మాట్లాడడం తగదు, ప్రజలందరూ నీ మాటలు గమనిస్తూ ఉన్నారు. స్టేషన్ఘన్పూర్ లో 16న జరిగిన ముఖ్యమంత్రి సభను వ్యంగంగా చెప్పుకునే బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రెస్ మీట్ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా శ్రీహరి పై అవాకులు చవాకులు చెప్పడం సరికాదని, జనం కనులు తెరచి నీవు చేసే ప్రతి క్రియ చూస్తున్నారు. శ్రీహరి వ్యక్తిత్వం ఎటువంటిది, రాజయ్య వ్యక్తిత్వం ఎటువంటిది, నీ నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు, కాంగ్రెస్ పార్టీ నీవు మాట్లాడుతు పోతూ ఉంటే చేతులు కట్టుకొని ఊరుకోదు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే గ్రామ గ్రామాన నిన్ను తరిమి తరిమి కొడతారు. నీ ఆలోచనల ప్రకారమే ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కడియం శ్రీహరి తప్పక విజయం సాధిస్తారని, నీవు ఎప్పుడు పగటి కలలు కంటూ భ్రమపడుతున్నా నీవు ఎప్పటికీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావు గుర్తుంచుకో అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వరంగల్ మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, కో-ఆపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ జడ్పిటిసి బొడ్డు వాసుదేవ్, మాజీ ఎంపీటీసీ జాలిగాపు వనమాల, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాలిగాపు దుర్గయ్య, ధర్మసాగర్ మాజీ సర్పంచ్ కూనూర్ రాజు, ధర్మసాగర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, నారాయణగిరి ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు నాగరాజు, యాదగిరి, పాషా పాల్గొన్నారు.

# ఆమె మాటే - తుపాకి తుటా.....!



- డి సీతాలక్ష్మి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు
- ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,ఆమె ఉపన్యాసాలతో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి దొరల గుండెల్లో తూటాలను పేల్చిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అన్నారు.

బుధవారం స్థానిక చంద్ర భవనంలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదురాలు మల్లు స్వరాజ్యం గారి 3వ వర్ధంతి సభలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్యం చిత్రపటానికి నాదెళ్ల లిలావతి పూల మాలా వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతా లక్ష్మి మాట్లాడుతు మల్లు స్వరాజ్యం సంపన్న కుటుంబంలో పుట్టి అతి చిన్న వయసులోనే 13 ఏల కే తుపాకి పట్టి నిజం ప్రభుత్వం కి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య చైతన్యవంతులను చేశారని అన్నారు. తుపాకి పట్టి గెరిల్లా పోరాట నిర్మించిన మల్లు స్వరాజ్యం నీ నిజాం సైన్యాలు యెదుర్కోలేక ఇంటిని సైతం తగలబెట్టారని అన్నారు.ఆ నాడు ఆమె ను పట్టిస్తే 10 వేల రూపాయిలు ఇస్తాము అని ప్రభుత్వం ప్రచురించింది గుర్తు చేశారు. స్వరాజ్యం రజాకర్ల పాలిట సింహా స్వప్నం అయ్యి నిలిచారని కొనియాడారు.ఆమె జానపద బాణీల్లో కవి కట్టి స్వయం గా ఆమె పాడి గ్రామంలోని ప్రజలను ఐక్యం చేసేదని తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ కు నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం పోటీచేసి 2 పర్యాయాలు సీపీఎం పార్టీ తరపున ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తి తో మహిళలందరూ ఐద్వా ఇచ్చే పిలుపులో, పోరాటలలో భాగస్వాములు అయినప్పుడే నిజమైన ఘన నివాలి అర్పించినట్టు అని సీత లక్ష్మి స్పష్టం చేశారు..ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవన జ్యోతి , వై పూర్ణిమా దేవి, గౌతమి యే జే, ఆఫీస్ భేరర్స్ సక్కుభాయి, జీ నాగలక్ష్మి, ఎమ్ సుబ్బలక్ష్మి , పట్టణ కమిటీ సభ్యులు కే సుసిల , గణపతమ్మ,సి యెచ్ దనమ్మ,డి నాగలక్ష్మి ,సౌదామిని ,సౌభాగ్యం తడితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఉద్యోగాల పంట.





- చక్కటి ర్యాంకులతో విద్యార్థులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 19, గ్రంథాలయం పై ఆధారపడి చదివిన విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. విడుదలైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్ష ఫలితాల్లో ఇద్దరు చక్కటి ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత మూడు సంవత్సరాలుగా గ్రంథాలయంలో వినియోగించుకుని వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లలో రాష్ట్రస్థాయిలో 142వ ర్యాంకుతో జోనల్ స్థాయిలో 18వ ర్యాంకుతో ఓపెన్ కేటగిరిలో భారీ లక్ష్మణ్ యాదవ్ మరియు రాష్ట్ర స్థాయిలో 25 ర్యాంకుతో జోనల్ స్థాయిలో 35 ర్యాంక్ తో ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం పొందిన సతీష్ శ్రీలత యాదవ్ ఉద్యోగం పొందారు. ఈ ఫలితాన్ని ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని జిల్లా కార్యదర్శి అర్జున్ గారు అన్నారు. విద్యార్థుల కృషి పట్టుదల అమోఘం అని వీరు ఉద్యోగం సాధించడం కొత్తగూడెం జిల్లా గ్రంథాలయకే గర్వకారణం అని వీరు ఉద్యోగానికి పొందడానికి గ్రంథాలయంలో ఏర్పాట్లతో సహాయ సహకారాలు అందించిన గ్రంథ పాలకురాలు మణి మృదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు మూడు సంవత్సరాల గ్రంథాలయమును వినియోగించు కున్నామని ఎటువంటి కష్టం వచ్చినా గ్రంథపాలకు రాలు తక్షణమే చర్యలు తీసుకొని సహాయ సహకారాలు అందించారని వారు ప్రోత్సాహంతోనే ఉద్యోగం పొందాలని ఇందుకు మేము జిల్లా గ్రంథాలయ సంస్థకు రుణపడి ఉన్నామాటు ఉద్యోగం సాధించిన ఇరువురు తెలియజేశారు.

## ఇబ్రహీంపూర్ ప్రభుత్వ పాఠశాల వీడ్కోలు సమావేశం



మార్చి 19 ( సీకే న్యూస్) చేగుంట : మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు ముందుగా వస్తున్న తరుణంలో తమ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థినీ విద్యార్థుల మాటలతో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో పంచుకున్నారు పదవ తరగతి అత్యంత అమూల్యమైనది అని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వివరించారు మరియు మంచి మార్కులతో సాధించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు పెట్టి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లతంబర్ రావు ఉపాధ్యాయులు వెంకటేశం మహేందర్ పరంధాములు ప్రసాద్ జ్యోతి కృష్ణవేణి నరేష్ గీత మరియు చౌదరి శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బీపీ షుగర్ చెకప్ క్యాంప్




పలమనేరు మార్చి 19 సి కె న్యూస్:

సేవా కార్యక్రమాల్లో వాసవి వనిత క్లబ్ ముందు వరుసలో ఉంటుందని చెప్పొచ్చు. ఈరోజు పలమనేరులోని, గంగమ్మ గుడి వీధిలో గల, ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు షుగర్, బిపి చెకప్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొని, హెల్త్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని, అందువల్లే ఈ హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించామని, ఆధునిక జీవన విధానంలో, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించడానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు కాబట్టే,ఈ హెల్త్ అవేర్నెస్ క్యాంపులు నిర్వహించామని, ఈ సందర్భంగా, క్లబ్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ రమ్య హరీష్, సెక్రటరీ విజయ ప్రసాద్, ట్రెజరర్ లక్ష్మీ రాజు, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ట్రైబల్ మ్యూజియం ను సందర్శించ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 19,** ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పెయింటింగ్ చిత్రాలతో పాటు గిరిజన వంటకాలకు సంబంధించిన స్టాల్స్ నిర్మాణం మరియు బాక్స్ క్రికెట్ గ్రౌండ్ పనులు శనివారం వరకు పూర్తి చేసి మ్యూజియమును విద్యుత్ కాంతులతో సర్వ సుందరంగా అలంకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను ఆయన సందర్శించి, బోటింగ్ ప్రదేశాలు బాక్స్ క్రికెట్ గ్రౌండ్, మ్యూజియం లోపల చిత్రీకరణ జరుగుతున్న పెయింటింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున శ్రీ సీతారాముని కళ్యాణ వేడుకలు తిలకించడానికి వచ్చే భక్తులు తప్పని సరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సన్నాహాలు చేస్తున్నందున, ఏ ఒక్క పని మిగలకుండా పూర్తి స్థాయిలో అన్ని పనులు పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చిన్నారుల బోటింగ్ సంబంధించిన పనులు చివరి దశలో ఉన్నాయని, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ మరియు గిరిజనుల ఆచార వ్యవహారాలు వారి కట్టు బాట్లకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాల పనులు శుక్రవారం లోగా పూర్తి కావాలని అన్నారు. సందర్శకులు సాంప్రదాయమైన గిరిజన వంటకాలు చవిచూడడానికి ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ రేపటిలోగా పూర్తి కావాలని, అలాగే ప్రస్తుతం మ్యూజియంలో ఉన్న వాష్ రూమ్ టాయిలెట్స్ ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని ఈఈ ట్రైబల్ చంద్రశేఖర్ కు ఆదేశించారు. ఇంకా ఏమైనా గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఖాళీగా ఉన్న ప్రదేశాలలో వేయించాలని, మ్యూజియం ప్రవేశ ద్వారం దగ్గర గిరిజన పల్లెల్లో ఉండే రచ్చబండ పెయింటింగ్ పూర్తిస్థాయి డిజైన్ గా వేయించాలని, స్వాగత ద్వారం పక్కన ఖాళీగా ఉన్న ప్రదేశంలో పార్కింగ్ పనులు ప్రారంభించాలని అన్నారు. అనంతరం గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎ సి ఎం ఓ రమణయ్య, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏ ఈ రవి, ఈవో జిపి శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా కొత్తగూడెం బార్ ఎన్నికల కోలాహలం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 19,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ అసోసియేషన్ లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది మార్చి 17 నుండి 20 మార్చి వరకు నామినేషన్ల ఘట్టంలో 34 మంది సభ్యులు వివిధ పోస్టుల కు నామినేషన్ దాఖలు చేశారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ, ట్రెజరర్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ, మహిళా రిప్రజెంటేటివ్ ల పోస్టులు భర్తీ కానున్నాయి. నేటి వరకు 34 సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 22న విత్ డ్రాస్ అదేరోజు నాలుగు గంటలకు, ఫైనల్ లిస్టు ఐదు గంటలకు బార్ నోటీసు బోర్డుపై పెడతారు. ఈనెల 27న సభ్యుల భవితవ్యం తేలనున్నది. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పలువెల గణేష్ బాబు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్స్ ఎర్రపాటి కృష్ణ మరియు పాల రాజశేఖర్లు గా నిర్వహిస్తారని పలివెల గణేష్ బాబు తెలిపారు.


# రంజాన్ సందర్భంగా పేద మహిళలకు డాక్టర్ జహీర్ అహ్మద్ చీరలు పంపిణీ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 19 :** ఏ ఎన్ బీచ్ హాస్పిటల్ అధినేత, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ , రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ , దక్షిణ నియోజకవర్గం 39వ వార్డులో ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు, పేద మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, వివేకానంద సంస్థ ద్వారా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కూడా రంజాన్ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని, పలు సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ , మరియు సంస్థ అధ్యక్షులు అప్పారావు, మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# పాల్వంచ సొసైటీ గోడౌన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి.

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 19,** పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ వివిధ గోడౌన్ ల నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కోరారు. బుధవారం పాల్వంచలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పాల్వంచ సొసైటీ పాలకవర్గం సభ్యులు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా సబ్సిడీ పై విత్తనాలు, ఎం ఆర్ పి ధరలకు విత్తనాలు పంపిణి చేస్తున్నామన్నారు. 6 ధ్యాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. వీటికి సరైన గోడౌన్ సదుపాయం లేదన్నారు. ప్రభుత్వం స్థలం ఏర్పాటు చేసినట్లయితే ఎరువులకు విత్తనాల గోడౌన్, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు గోడౌన్ నిర్మించుకుంటామని, దానికి సరిపడా స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కొత్వాల కోరారు. జిల్లా కలెక్టర్ ను సత్కరించిన కొత్వాల, సొసైటీ పాలకవర్గం. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కొత్వాల తోపాటు సొసైటీ పాలకవర్గం సభ్యులు శాలువా, బొకేలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడ్గామ్ రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, సీఈఓ జి లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పలు విషయాల పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన సి. ఐ జి.డి.బాబు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి19 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మీ కోసం మీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అఫీషియల్ కాలనీ ప్రాంతంలో ప్రజలను కలుసుకుని, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, తక్షణ పరిష్కారం చేయడం జరిగింది. అదనంగా, సైబర్ క్రైమ్, చీటీల మోసాలు, ఇతర ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏదైనా సమస్య ఏర్పడిన సందర్భంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.డి బాబు ని సంప్రదించవచ్చు. తక్షణ స్పందన కోసం 9440796019 నంబర్కి ఫోన్ చేయాలని ప్రజలకు సూచించడం జరిగింది.

# వైసీపీ అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం చిందులా?

- చంద్రబాబు పవన్ లది
- పది నెలల అట్టర్ ఫ్లాప్ పాలన
- అభివృద్ధికి బాటలు వేసిన వైఎస్ఆర్ పేరు తొలగిస్తారా?
- తమ కార్పొరేటర్లు డబ్బుల ఎర కి చిక్కరు
- ఫ్లాప్ పోయినప్పటికీ ఉన్నవారంతా వైసిపి బ్లడ్..
- మీడియాతో వాసుపల్లి ఫైర్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 19 :** వైసిపి చేసిన మహోత్తరమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ తనవిగా చూపిస్తూ కూటమి ప్రభుత్వం చిందులు వేయడం సిగ్గు చేటు అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. అశీలమెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం దక్షణ వైసిపి వార్డు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం ఐదు నెలల పదవుల వ్యామోహంతో తమ కార్పొరేటర్లకు డబ్బుల ఎరవేసి లాక్కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అధికార వ్యామోహాలతో వైసిపి వీడిన మిగిలిన వారంతా ఉన్నది వైసిపి వారసుల మాత్రమేనన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలో కూర్చున్న కూటమి ప్రభుత్వం 10 నెలల పాలన పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. కుటిల రాజకీయాల చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ అసమర్థుడిగా మిగిలిపోయారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎంతో ప్రజలకు సేవలు అందించారన్నారు. ఆయన అధికారంలో ఉండి ఉంటే 75 వేల కోట్లు పేద ప్రజల ఖాతాల్లోకి చేరేవన్నారు. కానీ ప్రజల గుండెచప్పుడు జగనన్న కన్నా ఎక్కువ సంక్షేమనందిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మొహం చాటేస్తున్నారని ప్రశ్నించారు. వారి చేతకాని తనం వల్ల ఆనాడు జగన్మోహన్ రెడ్డి నిర్మించిన 17 మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. దక్షిణ నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో జరిగిన అభివృద్ధికి వైసిపి బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. కానీ దానిని దెబ్బతీయాలన్న ఆలోచనతో జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా అంకెల గ్యారడి చూపించి అసెంబ్లీని ఏకపక్షంగా నడిపిస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖలో కూటమి నాయకుల దాదాగిరితో వైయస్సార్ పేరును రాత్రికి రాత్రి తొలగించడం దుర్మార్గమన్నారు. మధురవాడ నేడు అభివృద్ధిలో ఉందంటే అక్కడ ఉన్న క్రికెట్ స్టేడియం కు అంతర్జాతీయ హోదా ఇచ్చిన ఘనత వైయస్సార్ అన్నారు. అలాగే ఆరిలోవ ప్రాంతం హెల్త్ సిటీగా మారిందంటే వైయస్సార్ హయాంలోనే జరిగిందన్నారు. వైసిపి నేతలపై అరాచకాలు, అక్రమ అరెస్టులు ఎన్ని చేయించిన జగనన్న అండగా ఉండగా తామె ఎవరో భయపడే ప్రసక్తి లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే అధికారంలోకి 175 సీట్లకు 175 సీట్లు వైసిపి కైవసం చేసుకుని మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతారని వాసుపల్లి గణేష్ కుమార్ ఘంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకిరామ్,

వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,జిల్లా సెకెరెటరీ పద్మనాభ అమ్మాజీ, 37 వ వార్డ్ కార్పొరేటర్ చెన్నై జానకిరామ్, జిల్లా ఆర్ టీ ఐ అధ్యక్షులు వద్దది దిలీప్, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,30 వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాల రావు 30 వ వార్డ్ ఇంచార్జి దశమంతుల చిన్ని, 31 వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ ఆర్ టీ ఐ అధ్యక్షులు దొడ్డి బాపు ఆనంద్, 32 వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 33వ వార్డ్ అధ్యక్షులు ముత్తబాటుల రమేష్, 34 వార్డ్ ఎర్రినమ్మ గుడి చైర్మన్ లండ రమణ, 35 వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనక రెడ్డి,39వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగాయమ్మ, సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయుడు, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకిల్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అరుగుల రాజు,సాగర్, బొడ్డు దానరాజ్, రఫి, వేణు, వాసట్టి శ్యామ్, వెంకీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ ప్రాథమిక ఆరోగ్య హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ.



జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య హెల్త్ సెంటర్ ను, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈరోజు మూడు గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేసినారు,రికార్డులను పరిశీలించినారు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించినా, తర్వాత సిబ్బందిలో ఇద్దరికి సోకాజు నోటీసులు ఇవ్వమని పై అధికారులకు సిఫారసు చేసినారు.

మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని డ్యూటీ సమయంలో అందరూ డ్యూటీలోనే ఉండే విధంగా ప్రయత్నం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్య సంరక్షణ కోసం పాటుపడాలని,సూచనలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో మరియు ఎండిఓ మరియు హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ స్వర్ణలత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పిసీసీ, చిత్రపటానికి పాలభిషేకం, దుబ్బాక ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి



**మార్చ్ 19 ( సీ కే న్యూస్) చేగుంట** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సామాజిక ఉద్యోగా స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన నేపథ్యంలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట గాంధీ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి, టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా చెగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఎండి ముజామిల్, మహేష్, ట్రెజారర్ బాల్ రెడ్డి, బ్లాక్ అద్యక్షులు కనకయ్య మాజీ ఫ్యాక్స్ చైర్మన్ రెడ్డిపల్లి వెంగళరావు ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ సీనియర్ గ్రామ అయిత పరంజ్యోతి జూకంటి రాజా గౌడ్ జగన్ గౌడ్ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్ల హామీలను నెరవేర్చాలి.

- ఏటా రూ.12 వేల చొప్పున భృతి ఇవ్వాలి... కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆటో కార్మికుల భరోసాగా... తెలంగాణ జన సమితి పార్టీ
- ఆటో కార్మికుల బాధ్యత ప్రభుత్వానిదే...
- పినపాక మండల తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లోని ఆటో అడ్డాను పినపాక మండలం తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి బుధవారం నాడు సందర్శించి ఆయన ఆటో కార్మికులతో కాసేపు మాట్లాడటం జరిగింది వారు కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో అన్ని విధాలుగా నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు, ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, ఎన్నికల ముందర ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్లు క్రియేటర్ 12000 బృతి ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో ఆటోనగర్ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు,ఈ కార్యక్రమంలో రాము కన్నయ్య సురేందర్ శంకర్ ప్రసాదు సతీష్ శ్రీను, ఆటో కార్మికులు తదితరులు ఉన్నారు...

# భద్రాచలం మండలంలో పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధమైన పరీక్షా కేంద్రాలు..





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19, భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ పదో తరగతి పరీక్షలపై ఈ క్రింది విషయాలను తెలియచేశారు

1. భద్రాచలం మండలంలో పదో తరగతి పరీక్షలకి 5 పరీక్ష కేంద్రాలని కేటాయించినారు .
2. ఇందులో 966 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు .
3. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు అమర్చబడినాయి .
4. పరీక్షకు సంబంధించిన అన్ని వసతులను ఏర్పాటు చేసినారు .
5. పరీక్ష పేపర్ల లీకేజీ ను అరికట్టుటకు ఈసారి పరీక్ష పేపర్లపై "క్యూ ఆర్ కోడ్" ప్రతి పేజీకి సీరియల్ నెంబర్ ని ముద్రించినారు
6. జిల్లాలో పరీక్షలపై ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేసినారు .
7. పరీక్షా హాలులోకి మొబైల్ ఫోన్స్ కానీ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని అనుమతి లేదు.
8. పరీక్ష సమయంలో పట్టణములో 144 సెక్షన్ ని అమలు చేస్తారు జిరాక్స్ సెంటర్స్ మూసి వేస్తారు
9. విద్యార్థులను పరీక్ష హాల్లోకి ఉదయము 8.30 నిమిషాల నుండి 9.35 నిమిషాల వరకు అనుమతిస్తారు.
10. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో మంచిగా పరీక్షలు రాయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేసినారు.

# యువతి యువకులకు వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ విషయంలో జాప్యం లేకుండా సకాలంలో అందించాలి.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19, ఓటర్ల సవరణ జాబితా మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు మరియు యువతి యువకులకు వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ విషయంలో జాప్యం లేకుండా సకాలంలో అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం బూర్గంపాడు లోని తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియను ఆయన పరిశీలించి, ఓటర్ సవరణ జాబితా రివిజన్ ఏవిధంగా జరుగుతున్నదని తాసిల్దార్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ సవరణ రివిజన్ నేడు చివరి రోజు ఉన్నందున 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా నూతనంగా ఓటు హక్కు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని, ఫార్మ్ 7 ద్వారా తొలగించాలని, అభ్యంతరాలపై దరఖాస్తులు చేసుకోవచ్చని, ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓటు తరలింపు ప్రక్రియ చేపట్టాలని, ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్ మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు చేసుకోవచ్చని ఓటర్లకు సిబ్బంది తెలియజేయాలని ఆయన అన్నారు. అలాగే నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టి నందున తప్పనిసరిగా కులం సర్టిఫికెట్లు, ఆదాయం సర్టిఫికెట్లు, నివాసం ఇతర సర్టిఫికెట్లు అవసరం ఉంటుందని, ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే జాప్యం చేయకుండా సకాలంలో అందించాలని అన్నారు. మండలంలో ఇసుక రీచ్ లు ఉన్న ఎలాంటి అనుమతులు లేకపోవడం తో ఇసుక కొరత ఉన్నదని. అక్రమ రవాణా జరగకుండా తమ సిబ్బందిని ఇసుక ర్యాంపు ల వద్ద 24 గంటలు కాపలా ఉంచడం జరుగుతుందని, తమ సిబ్బందిలో కొంతమందిని ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద ఉండాల్సి వస్తుందని అన్నారు. సర్టిఫికెట్లు విషయంలో జాప్యం లేకుండా పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు ఓటర్లు సవరణ ప్రక్రియ పూర్తవుతుందని బూర్గంపాడు తహసిల్దార్ ముజాహిద్ ఐటీడీఏ పీవో కి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు మరియు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# భద్రాద్రి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ.

## బీజేపీ భద్రాద్రి జిల్లా నూతన అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి భద్రాచలం విచ్చేయగా, భద్రాచలం నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక బ్రిడ్జి సెంటర్ వద్ద పూల మాలలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు.

సపరివార సమేతంగా భద్రాద్రి రామాలయమును దర్శించుకున్న తరువాత స్థానిక రెడ్డిసత్రంలో జరిగిన ప్రెస్-మీట్ లో ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో బీజేపీ పార్టీ జూనియర్, సీనియర్ నాయకులను, కార్యకర్తలను ఎలాంటి తారతమ్యం భేదాలు లేకుండా కలుపుకుంటూ పార్టీని బలపరుస్తూ, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

మన జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కథ సమాప్తమయిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్న ముగ్గురు మంత్రులు ఎలాంటి ప్రత్యేక విధులు, నిధులు జిల్లా కోసం తీసుకురాకపోగా, పాత పనులకు కమీషన్లు వసూలు చేస్తూ, అవినీతికి పరాకాష్టగా మిగిలారని, ఈ రెండు పార్టీలతో విసిగి నలిగిన జిల్లా ప్రజలు భారతీయ జనతా పార్టీని భవిష్యత్తు దిక్సూచిగా చూస్తున్నారని, దానికి ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలలో పెరిగిన ఓట్ల శాతం నిదర్శనమని అన్నారు.

అలాగే బీజేపీ కేంద్ర ప్రభుత్వం కూడా జిల్లాలో రైల్వే లైన్ నిర్మాణానికి, భద్రాద్రి రామాలయానికి, గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తున్న విషయం కూడా అందరికీ విదితమే అన్నారు.

ఈ సందర్భంగా రానున్న ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జిల్లాలో పోలింగ్ బూతు స్థాయిలో జెండాలు ఎగిరివేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, బీజేపీ సీనియర్ నాయకులు త్రినాథ రావు, ములిశెట్టి రామ్మోహన్ రావు, పసుమర్తి సతీష్, రఘురాం, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట్ల క్రాంతి కుమార్, బీజేపీ భద్రాచలం, చర్ల మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, నూపా రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మహిళా మోర్చా నాయకులు ముక్కెర కోటేశ్వరి, పట్టణ కమిటీ నాయకులు చెల్లుబోయిన వెంకన్న, యువ మోర్చ నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నెం సాయి లక్ష్మణ్, అన్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన డా. మొహమ్మద్ సాదిక్



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 19 : రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మాజీ సభ్యులు, విశాఖపట్నం జీవీఎంసీ 39వ వార్డ్ కార్పొరేటర్ డా. మొహమ్మద్ సాదిక్, అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలపై ప్రస్తావించిన తీరు గొప్ప ప్రశంసనీయం అని పేర్కొంటూ, విశాఖ ప్రజలు మరియు ప్లాంట్ కార్మికుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. సాదిక్ మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆర్థిక, భావోద్వేగ అడుగుజాడ అని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు,ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రారంభమైన ఈ ప్లాంట్ కోసం అమృతరావు, తెన్నేటి విశ్వనాథం వంటి అనేక మహానుభావులు చేసిన త్యాగాలు మరువలేనివని, వారి కలను కాపాడేందుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీలో గళమెత్తడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టమైన అవగాహన, తన ప్రాంతానికి న్యాయం చేయాలనే పట్టుదల, ప్రజా ప్రయోజనాలను కాపాడే విధంగా అసెంబ్లీలో గట్టిగా పోరాడిన తీరు ప్రశంసనీయం అని డా. సాదిక్ అన్నారు. స్టీల్ ప్లాంట్ సమస్యను ప్రాధాన్యతతో ప్రస్తావిస్తూ, దీనికి ప్రధాన కారణాలను కచ్చితంగా ఉద్ఘాటించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థిరమైన వైఖరి వల్లే స్టీల్ ప్లాంట్ అంశం అసెంబ్లీలో తీవ్ర చర్చకు దారి తీసింది, తద్వారా ప్రభుత్వాన్ని మరింత కదిలించే అవకాశం లభించిందని అన్నారు. ఆయన కృషి, నిబద్ధత చూస్తుంటే స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై ప్రజలకు విశ్వాసం కలుగుతోందని, తద్వారా స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారానికి మరింత దారితీసేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.డా. సాదిక్, కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవానికి తీసుకుంటున్న చర్యలను సమర్థిస్తూ, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్ను తిరిగి ఆదుకునేందుకు విద్యుత్తు, మాంగనీస్ వంటి సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, కేంద్రం ఐరన్ ఓర్, కుకింగ్ కొల్ వంటి కీలక ముడిసరుకుల సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, విశాఖ ఉక్కు ప్లాంట్ మనుగడ కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, ప్రజలు ఐక్యంగా నిలబడాలని డా. సాదిక్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను ప్రాముఖ్యతతో తీసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని, స్టీల్ ప్లాంట్ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.

# ప్రతి కొనుగోలు వస్తువుపై రసీదు తప్పనిసరి

## ఇల్లందుప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి






సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19, ఇల్లందు లోని స్థానిక కరెంట్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం నందు అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని,ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వినియోగదారుల హక్కులు, బాధ్యతలు గురించి వివరించినారు. ముఖ్యంగా వినియోగదారులు ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ప్రతి వస్తువుపై తయారీ తేదీ మరియు ముగింపు తేదీ చూసుకోవాలని, ఆన్లైన్లో మోసాలు జరుగుతున్నందున ఆన్లైన్ వస్తువులపై కూడా రసీదు తీసుకోవాలని తెలిపినారు, రసీదు తీసుకోవడం వలన మనకు జరిగిన నష్టాన్ని కన్స్యూమర్ ఫోరంలో కేసు వేసి కంపెనీ దారులపై చర్యలు తీసుకొని నష్టపరిహారం పొందవచ్చని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ విద్యార్థినిలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోజడ్ల శ్రీనివాసరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్: మండలంలోని మంగళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోజడ్ల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. ఆయన కుమారుడు బొజడ్ల రవికుమార్ ని , అతని భార్యను కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీకి బోజడ్ల శ్రీనివాసరావు చేసిన సేవలను మంత్రి కొనియాడారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- పెందుర్తి సి. ఐ కే.వి. సతీష్ కుమార్




సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 19: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామదేవతల పండగలు, తీర్థాలు, పరశులు మరియు ఇతర సాంప్రదాయ వేడుకలు ఘనంగా నిర్వహించబడుతు న్నాయి. ఈ సందర్భంలో ప్రజలందరూ భక్తి, శ్రద్ధలతో పాల్గొని శాంతి భద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అసభ్య ప్రవర్తనకు తావు లేదు.. పండగలు, పుట్టినరోజులు, వివాహ వేడుకలు మరియు ఇతర ఉత్సవాల్లో మహిళలతో అసభ్యకరంగా డాన్సులు చేయించడం, అశ్లీల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చట్టపరంగా నేరం. ఇలాంటి అసాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. అటువంటి వారిపై శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిస్తున్నాం.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట... పండగల సందర్భంగా పేకాట, గులాట, మద్యం సేవించడం లేదా మద్యం మత్తులో బహిరంగ ప్రదేశాల్లో గొడవలు చేయడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరిపితే, సంబంధిత వారిపై కేసులు నమోదు చేయబడుతాయి. పండగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుకలు. కాబట్టి, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలి. పండగల పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రజలు భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పెందుర్తి కే.వి. సతీష్ కుమార్, ప్రజలను కోరడమైనది.

# వలిగొండ మండల కేంద్రంలో శ్రీ సాయి,కూరగాయలు మరియు పండ్ల హెూల్సేల్ రిటైల్ షాపు ప్రారంభం.


షాపు ఓనర్ మల్లేశం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ చౌరస్తా మెయిన్ రోడ్డులో ఈరోజు కూరగాయల మరియు హెూల్సేల్ డీటెయిల్స్ షాపు షాపు ఓనరు తెలుసూరి మల్లేశం ప్రారంభించినారు. మీడియాతో మాట్లాడుతూ మా షాపుల్లో కూరగాయలు పండ్లు హెూల్ సేల్ మరియు రిటైల్ ధరకు అమ్మబడునని షాప్ కు ఒకసారి వచ్చి సంప్రదించాలని శుభకార్యములకు ముందుగా చెబితే సప్లై చేస్తామని కస్టమర్లు కు అందుబాటులో ఉండే ధరలు ఉన్నాయని,సంప్రదించగలరని కోరుతూ మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు.

- రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత.
- ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి.
- సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19,
టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది.ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు.
వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ బోడ శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అంకెల గారడీ తప్ప హామీల అమలుకు పాతర.

- అబద్దాలు.. అంకెలు తప్ప వాస్తవాలు లేవు.
- ప్రధాన రంగాలకు కేటాయింపులు శూన్యం.
- కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే అంకెల గారడి తప్ప మేనిఫెస్టో లో ప్రకటించిన హామీలకు పాతర వేశారని, అబద్ధాలు అంకెలు తప్ప వాస్తవాలు లేవని, ప్రధాన రంగాల కు బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడం కాంగ్రెస్ అసమర్ధ పాలనకు అద్దం పడుతుందని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆరోపించారు. మహిళలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ గత బడ్జెట్ లోనూ, ఈ బడ్జెట్‌లోనూ నయాపైసా కేటాయించ లేదన్నారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతిపై బడ్జెట్‌లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు అని తెలిపారు. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదని, వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసిందని అన్నారు. బడ్జెట్ కేటాయింపుల కు, ఆచరణకు అసలు పొంతనే లేదన్నారు. ప్రధాన రంగాలైన విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణమని, రైతుకిచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారని విమర్శించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై సీఎం రేవంత్ రెడ్డి కృషి చారిత్రాత్మకం.. సురేష్ యాదవ్



మిర్యాలగూడ సీకే న్యూస్ 19 మార్చి,స్థానిక విద్య,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి చారిత్రాత్మక మని బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొర్ర పిడత సురేష్ యాదవ్ పత్రిక ప్రతినిధులకు తెలియజేశారు.బుధవారం స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్ సమావేశంలో మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీలో బీసీలకు స్థానిక విద్య,ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు తెలంగాణ శాసన సభ ఆమోదానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి తోపాటుగా అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల ఆమోదంతో పాటుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏ అంశాలు ప్రస్తావించారో అవే అంశాలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఒక్కొకటి గా వాటి అమలుకి కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని భవిష్యత్తులో రేవంత్ రెడ్డి నాయకత్వములో తెలంగాణ నుండే గొప్ప సాంఘీక విప్లవం రాబోతుందని బడుగు, బలహీన వర్గాలకు అది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,వచ్చే నెల 6,7 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణానికి మరియు పట్టాభిషేకం మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణం ఏర్పాట్ల కొరకు మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా కల్యాణ మండపంలోని భక్తులకు మరియు కళ్యాణం మండపం బయట ఉండే భక్తుల కు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పాలి హౌజ్ లు ఏర్పాట్లు చేస్తున్నామని అలాగే గోదావరి కరకట్ట పక్కన తక్కువ ఖర్చుతో భక్తులు బస చేయడానికి క్యాంప్ సైడ్ హౌస్ లు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి అయిపోయాయని, కళ్యాణ మండపంలో జరగవలసిన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగిందని, అధికారులు వారికి అప్పగించిన పనుల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు భద్రాచలం రాగానే వారికి కళ్యాణమండపానికి నేరుగా వెళ్లడాని కి ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందరికీ అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు భక్తులు కూడా అధికారులకు సహకరించి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి తిరిగి మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు.

అనంతరం భక్తుల కొరకు పెర్మనెంట్ గా, తాత్కాలికంగా నిర్మాణం చేపడుతున్న టాయిలెట్లు, వాష్ రూమ్ లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ శాఖ డి ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం డి ఈ రవీందర్,తాసిల్దార్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత బడ్జెట్లకు భిన్నంగా రాష్ట్ర బడ్జెట్.



ముందస్తు వ్యూహంతో బడ్జెట్ తగ్గుదల.
విద్యారంగం పై కేటాయింపు నిరాశ మిగిల్చింది.
ఎస్సి, ఎస్టీల అభ్యున్నతికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయం.
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,కొత్తగూడెంలో గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్కు భిన్నంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని, గతంలో అంకెల గారడీ స్పష్టంగా కనిపించగా ప్రస్తుత బడ్జెట్ వాస్తవానికి దగ్గరలో ఉందని, గత బడ్జెట్ కంటే 14,505 కోట్లు తగ్గుదల తో బడ్జెట్ ప్రెవేశపెట్టడం ఇందుకు నిదర్శనమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముందస్తు వ్యూహంలో భాగమేనన్నారు. ఆరు గ్యారంటీలకోసం 56వేళా కోట్లు కేటాయించడం ఆహ్వానించదగిందే అయినప్పటికీ ఆచరణ అనుమానమేనన్నారు. వ్యవసా రంగానికి బడ్జెట్ పెంచి సాగునీటి ప్రాజెట్లులకు కేవలం రూ.23వేళా కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. విద్య, వైద్య రంగాలకు, సంక్షేమ రంగానికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రము రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోండని, అప్పులు తెస్తేనే రాష్ట్ర నడిచే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని, ఐతే వీరికి కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన బడ్జెట్లోని ప్రతి పైసా పూర్తి స్థాయిలో ఖర్చుచేస్తేనే ప్రజలు హర్షిస్తారాన్ని అన్నారు.

# మెడికల్ గ్రౌండ్స్ ద్వారా చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 19,మణుగూరు ఏరియా లోని సింగరేణి ఉద్యోగులు నివాసముంటున్న పివి కాలనీ ఎం సీ మరియు టి-2 టైప్ క్వార్టర్స్ ను మెడికల్ గ్రౌండ్స్ ద్వారా ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఎస్ఓ టు జిఎం కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించ బడినది.
ఏరియా క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ అధికారి, ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ సమక్షంలో జరిగిన ఈ కౌన్సిలింగ్ లో ఎంసి, టి2 టైప్ క్వార్టర్స్ పై భాగంలో నివాసముంటున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు అనారోగ్యం కారణాల వల్ల మెట్లు ఎక్కి దిగడానికి ఇబ్బంది పడుతున్న వారికీ పై క్వార్టర్ నుండి క్రింది క్వార్టర్ కేటాయించాలని 14 మంది ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ఆయా దరఖాస్తుల లో పేర్కొన్న విధంగా అనారోగ్య కారణాల ధృవీకరణ పత్రాలను కంపెనీ డాక్టర్ పరిశీలించిన అనంతరం అర్హత గల ఉద్యోగుల జాబితాను రూపొందించారు.క్రింది క్వార్టర్స్ ఖాళీలను బట్టి సీనియారిటీ ప్రకారం క్రింది క్వార్టర్ కేటాయించడం జరుగుతాయని అధికార ప్రతినిధి మరియు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , డా. రమణయ్య , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదాదేవి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో ఘనంగా అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి గోదాదేవి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం వైభవంగా వేద పండితుల సమక్షంలో, గుడి నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి తోలిపురం వెంకటరెడ్డి సోలిపురం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో,నిర్వహించినారు, స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సోలిపురం వెంకటరెడ్డి, జిల్లా నాయకులు కోసంగి రాములు, సోమిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ వెద పండితులు కారంపొడి నరసింహాచార్యులు, శ్రీరంగ ఫణీంద్ర చార్యులు, గోవర్ధన శ్రీరామ్ ఆచార్యులు, వెంకటరమణాచార్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు మొక్కులు తీసుకున్నారు, కళ్యాణ మహోత్సవం వేడుకల్లో తలంబ్రాలు తెచ్చే సమయంలో కోలాటాల వేడుకలు ఆడపడుచులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 19.విద్యారంగానికి కేటాయించిన 23108 కోట్లలో ఎంప్లాయిస్ జీతాలకే 22 వేల కోట్లు పోతాయి
అణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి
విద్యారంగాన్ని అనిచివేస్తే ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో మిల్టెంట్ ఉద్యమాలు ఉంటాయి
పల్లగొర్ల మోదీరాందేవ్
భువనగిరి : బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని వేలాదిమంది విద్యార్థులతో భువనగిరి %+టాజ్% జూనియర్ కాలేజీ నుంచి ప్రిన్స్ చౌరస్తా వద్దకి ర్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 5.5 అంటే 23108 నిధులు కేటాయించడం అన్యాయం రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 5.5 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు ప్రభుత్వానికి స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా ఈ ప్రభుత్వాలు చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిధులు కేటాయించలేదు మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అని చెప్పి దాన్ని గోవింద కొట్టారు యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 నుండి 20% నిధులు కేటాయించాలి పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అన్నారు లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు ఈ ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, మధు, ఎండి నిహాల్, సిద్ధార్థ, వాసు, మణికంత, రమాదేవి, మల్లేశ్వరి, ఉదయ్ శ్రీ, విగ్నేశ్వరి, మనీషా తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర బడ్జెట్ తీపి, చేదు కలగలిపి ఉగాది పచ్చడిగా ఉన్నది

- గొప్పలకు పోకుండా ఉన్నంతలో బడ్జెట్ పెట్టారు
- కేంద్రం నుండి రావాల్సిన నిధులు రాకుంటే రాష్ట్రాన్ని నడపడం కష్టమే
- బిజెపి పాలిత రాష్ట్రాలకు కేంద్రం ఎక్కువ డబ్బులు ఇస్తున్నారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



సి కె న్యూస్ ప్రతినిధి: భారీ రుణ భారం, సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల మధ్య ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామాత్యులు సాహసోపేతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ తీపి, చేదు కలగొలుపు ఉగాది పచ్చడిలాగా ఉన్నది. సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలు పట్ల సమతుల్యత కోసం ప్రభుత్వం ప్రయత్నించినట్లు కనిపించింది. గొప్పలకు పోయి బడ్జెట్‌ను పెంచకుండా, పన్నుల భారం మోపుకుండా, ఉన్నంతలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. తొలి పూర్తి స్థాయి బడ్జెట్ తరువాత అనుభవంతో వాస్తవికంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం పథకాలకు లక్ష కోట్లు ఉండగా అందులో ఆరు వాగ్దానాలకు అమలుకు 56 వేల కోట్లు సహా, సంక్షేమ పథకాలకు రూ.1.04 లక్షల కోట్లు కేటాయించడాన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే, వారసత్వంగా వచ్చిన అప్పులతో పాటు, తిరిగి చెల్లించేందుకు చేస్తున్న అప్పులు , బడ్జెటేతర రుణాలు కలిపి అప్పులు రూ.8లక్షల కోట్లకు చేరుకోవడం, జిఎస్‌డిపిలో రుణ నిష్పత్తి పరిమితి మించి 28.1 చేరడం కొంత ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి ద్వారా ఆర్థిక వనరులను కేంద్రీకృతం చేసిన ప్రభావం రాష్ట్ర బడ్జెట్‌లపై పడుతున్నది. నిధుల సమీకరణకు భూముల విక్రయం, మద్యం ద్వారా సుమారు రూ.60 వేల కోట్లు సమీకరించాలని భావించడం సమంజసం కాదు. నీటిపారుదలకు రజూ23,354 కోట్లు మాత్రమే కేటాయించారని ఆ నిధులు ఏమాత్రం సరిపోవు. కాళేశ్వరం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయాలంటే ఇంకా ఎక్కువ నిధులు అవసరం అవుతాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి రూ.2900 కోట్లు మాత్రమే కేటాయించారని వాస్తవానికి రూ.11,600 పెట్టాలని, వైద్యరంగానికి 4.5శాతం మాత్రమే కేటాయింపులు చేశారు. , విద్యారంగానికి 7.5 శాతం మాత్రమే కేటాయించారు. ఇంకా పెంచాల్సి ఉంది. కనీస బడ్జెట్ విద్యా, వైద్యరంగాలకు ఇంకా 20 శాతం వరకు కేటాయింపులు చేయవచ్చు. జర్నలిస్టులకు పని భద్రత లేదని, ప్రతి వర్గానికి ఆర్థికంగా, ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలని అన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల భద్రత, వేతనాల పెంపుదల ప్రస్తావన లేదని అన్నారు. ఉన్నంతవరకు ఇది మంచి బడ్జెట్ అని, ఈ స్థితిలో ఇంతకంటే సాధ్యం కాదని సాంబశివరావు తెలిపారు.

# ఆత్మీయత.... మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్
- 1500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఏదులాపురం మున్సిపాలిటీ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**– పాలేరు నియోజకవర్గంలోని ఒక్కో మసీదుకు రూ. లక్ష చొప్పున మంజూరు : మంత్రి పొంగులేటి**

మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45 మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్టాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతన పై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# మహా ప్రస్థానం... మహాద్భుతం...





**ఖమ్మం సత్తుపల్లి లో మోడల్ వైకుంఠధామాలు**
**సూర్యాపేట నల్గొండ మోడల్ గా తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్, కమిషనర్లకు మంత్రి తుమ్మల ఆదేశం**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:మనిషి మరణించిన తర్వాత చివరి మజిలీ మహా "ప్రస్థానం" మహా అద్భుతంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు అధికారుల ఆదేశించారు. బుధవారం హైదరాబాదులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైకుంఠధామాల నిర్మాణాలపై సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం సత్తుపల్లిలల్లో మోడల్ వైకుంఠ దామాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అగస్త్య, సత్తుపల్లి కమిషనర్ నరసింహ ఆదేశించారు. మనిషి పుట్టుకతో పాటు చివరి మజిలీ సైతం సక్రమంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తలంచిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ఖమ్మం సత్తుపల్లి కేంద్రాలలో వైకుంఠధామాలను అద్భుతంగా నిర్మాణం చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలపాలన్నారు. ఈ మేరకు కన్సల్టెన్సీ కంపెనీ ప్రతినిధులు మోడల్ వైకుంఠధామాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వాటిని పరిశీలించిన మంత్రి తుమ్మల సూర్యపేట నల్గొండలో వైకుంఠధామాలను మోడల్గా తీసుకొని ఆ ప్రకారం నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య లేకుండా భూ కేటాయింపు, నిధులు విడుదల చేసేలా కలెక్టర్ ను ఆదేశించారు. మోడల్ వైకుంఠధామాలతో అన్ని మతాలకు సమ ప్రాధాన్యంతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైకుంఠధామాలలో ఇలాంటి సౌకర్యాలు లేకుండా పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా అత్యాధునిక హంగులతో భూలోక స్వర్గాలను తలపించేలా నిర్మాణం చేపట్టాలన్నారు.
అందంగా రూపుదిద్దాలని మంత్రి తుమ్మల కన్సల్టెన్సీలను ఆదేశించారు.

## ప్రజలు రోడ్డు భద్రతా పై అవగాహన కలిగి ఉండాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు
- రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




వేములపల్లి సీకే న్యూస్ మార్చి19 :రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్న ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.వేములపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గమ్యాన్ని చేరాలన్న ఆత్రుతలో వాహనదారులు తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, అతివేగం ప్రమాదకరమన్నారు. ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, రోడ్డు దాటడం చేయకూడదన్నారు. ప్రమాదాలపై స్థానికంగా ఉన్న ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని నియమించారు. ప్రమాదాలు జరగకుండా ప్రజల అభిప్రాయాలు కమిటీకి తెలపాలని దాని ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు సిఐలు పివిడి ప్రసాద్, ఎస్సైలు వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- ఆశా వర్కర్ల సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా
- కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్,కళ్యాణం వెంకటేశ్వరరావు డిమాండ్




సి కె న్యూస్ ప్రతినిధి:ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ఆశ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని ఆలోపు మిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్,కళ్యాణం వెంకటేశ్వరరావు లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/- లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు మరియు జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని హామీలను అమలు చేయమంటే ఇచ్చిన మాటలు హామీలను మర్చి బడ్జెట్ లేదని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల కడుపు నింపే విధంగా పారితోషికాల కాకుండా ఫిక్స్ వేతనాలు నిర్ణయించి కనీస వేతనం 18000 మరియు ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని లేనియెడల ఆశాలు అసెంబ్లీని ముట్టడించడానికి సిద్ధమవుతారని వారు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.రమ్య, శీలం నర్సింహారావు, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, రాములు,వీరన్న ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.మంగమ్మ,బి.అమల నాయకులు రమణ,సమాదానం,నాగమణి,కమల,రాణి,సరోజిని, జ్యోతి,సాహిబీ తదితరులు పాల్గొన్నారు

## బాధ్యులపై చట్టరీత్యా చర్యలు



సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ: ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్ కుమార్ పై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలను చట్టరీత్యా శిక్షిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కిరణ్ ను మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఎదురుపడి కాంగ్రెస్ పార్టీని ఢీకొనే సత్తా లేక వెనుక నుంచి తమ పార్టీ నాయకుల పై కొంతమంది ప్రతిపక్ష నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా మంగళగూడెంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోజడ్ల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుమారుడు బొజడ్ల రవికుమార్ ని ఓదార్చారు. పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎం.వి. పాలెం లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకకు హాజరయ్యారు. అంతకుముందు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో ఇటీవల మృతి చెందిన ధరావత్ కిషోర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

# నియమ నిబంధనలతో సాయి పల్లవికి సమస్యేనా?



సాయి పల్లవి గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుందన్నది తెలిసిందే. ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా? పాత్ర కోసం పనిచేస్తుంది తప్ప పారితోషికం కాదని ఇప్పటికే చాలా సినిమాలతో ప్రూవ్ చేసింది. గ్లామర్ పాత్రల్లో నటించాలని ఎన్నో అవకాశాలు..కోట్లు గుమ్మరించడానికి నిర్మాతలు ముందుకొచ్చినా? నో వే అనేసింది. దర్శక, రచయితలు ఆమెను ఒప్పించడానికి ఎంతగా కష్టపడాలి? అన్నది ఇటీవలే చందు మొండేటి మాటల్లో అర్దమైంది.కెరీర్ మొదలైన దగ్గర నుంచి నేటివరకూ కేవలం డీసెంట్ రోల్స్ మాత్రమే చేసింది. తాను ఏ సినిమా చేసినా? అందులో హీరో ఉన్నా? హీరోతో పాటు తన పాత్ర కూడా అంతే బలంగా ఉండేలా చూసుకుంది. ఈ విషయంలో సాయి పల్లవి ఎంతో తెలివిగా సక్సస్ అయింది. ఎక్కడా గ్లామర్ , స్కిన్ షోలకు చోటు ఇవ్వకుండా నటించింది. దీంతో సాయి పల్లవితో సినిమా తీయాలనుకుంటే కొన్ని కండీషన్లు ఉంటాయి? అని దర్శకులకు అర్దం చేసుకుని..ఆమె అభిరుచి మేరకు పాత్రలు రాయడం మొదలు పెట్టారు.ఇంతవరకూ బాగానే ఉంది. మరి ఇలాగే ఉంటే ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉంటుందా? అంటే అది కష్టమనే నిపుణులు భావిస్తున్నారు. ఇండస్ట్రీకి కొత్త నీరు వచ్చే కొద్ది పాత నీరు పోవడం సహజం అన్న మాటను గుర్తు చేస్తున్నారు. ఎంత ఫేం ఉన్నా? సీన్ డిమాండ్ చేసిందంటే? నటి పూర్తిగా డైరెక్టర్ కోణంలో నటించాల్సి ఉంటుందని ఇప్పటి వరకూ ఆ ఛాన్స్ సాయి పల్లవి విషయంలో ఏ డైరెక్టర్ తీసుకోకోపోవడంతో సమస్య మొదలవ్వలేదని అంటున్నారు.ఆరోజు వచ్చిన నాడు సాయి పల్లవి కెరీర్ ప్రతికూల పరిస్థితుల్లో పడే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. కీర్తి సురేష్ కూడా 'మహానటి' సక్సెస్ తర్వాత వచ్చిన ఎన్నో అవకాశాలను ఇలాగే వదులుకుందని..చివరికి ఛాన్సులు తగ్గడంతో? తాను కూడా ఓ మెట్టు దిగాల్సి వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉండాలంటే సక్సెస్ , ట్యాలెంట్ తో పాటు దర్శక, రచయితల విజన్ ని కూడా అర్దం చేసుకోవాలన్నారు. మొండి పట్టుదలకు పోతే కెరీరే ప్రశార్ధకం అవుతుందని భావిస్తున్నారు.



డయానా పెంటీ తన కోసమే రూపొందించబడినట్లుగా ప్రతిదీ కనిపించేలా చేయడానికి ఒక మార్గం ఉంది

# మెగా - అనిల్.. అసలు మోత ముందుగానే..




మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోయే చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు పెంచేసింది. మెగా ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కలిగించే సినిమా వస్తుందని అనిల్ రావిపూడి ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎడాపెడా నవ్వించే స్క్రీన్‌ప్లే, మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామాతో ఓ ఫుల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సినిమాను డిజైన్ చేస్తున్నాడట. అయితే ఈ సినిమాకు మ్యూజిక్ ఎవరు అందిస్తారనే విషయంపై గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతోంది.ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు దాదాపు తెరపడినట్లే అని తెలుస్తోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు చార్ట్‌బస్టర్ ఆల్బమ్ ఇచ్చిన భీమ్స్ సిసిరోలియోను మెగాస్టార్ మూవీకి సంగీత దర్శకుడిగా తీసుకున్నట్లు టాక్. ఇంకా అఫీషియల్ గా క్లారిటీ రాకపోయినా దాదాపు అతనే బెస్ట్ అని అనిల్ డిసైడ్ అయ్యారట. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భీమ్స్ ఈ సినిమాలో నాలుగు పాటల్ని ఇప్పటికే కంపోజ్ చేసేశాడట. ఇది మెగాస్టార్ సినిమాలకు ఇప్పటివరకు లేని ట్రెండ్ అని చెప్పుకోవాలి.సాధారణంగా సినిమాకు స్క్రిప్ట్ పూర్తి అయ్యాక, ఒకట్రెండు షెడ్యూల్స్ అయిన తర్వాత మ్యూజిక్ వర్క్ ప్రారంభమవుతుంది. కానీ అనిల్ రావిపూడి తన స్టైల్ లో ముందుగానే మ్యూజిక్ వర్క్‌ను కంప్లీట్ చేయిస్తున్నాడు. అందులోనూ భీమ్స్ ప్రస్తుతం మాస్ ఆల్బమ్‌లకు స్పెషలిస్ట్‌గా మారిపోయాడు. 'మ్యాడ్,' 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి సినిమాలకు ఇచ్చిన పాటలు ఎంతగా వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.ఇక చిరు సినిమాలో అద్భుతమైన మాస్ బీట్‌తో ఒక పాట, మరో పూర్తి ఫోక్ సాంగ్ ఉండబోతున్నాయని టాక్. ఇప్పటి వరకు వచ్చిన సమాచారం ప్రకారం, వీటిలో ఒక పాట ఏకంగా మెగాస్టార్ ఫ్యాన్స్ కు పునకాలు తెప్పించేలా ఉంటుందట. ఇంకా షూటింగ్ మొదలుకాకముందే ఈ తరహా వర్క్ కొంత వరకు ఫినిష్ అవ్వడం చాలా గ్రేట్. అసలే నెక్స్ట్ సంక్రాంతిని టార్గెట్ చేస్తూ వస్తున్న సినిమా కాబట్టి ముందే మ్యూజిక్ వర్క్ ఫినిష్ అయితే పెద్ద భారం తగ్గుతుంది. . చిరంజీవితో చేసిన ఈ సినిమా తర్వాత టాలీవుడ్‌లో అతని రేంజ్ మరింత పెరిగే అవకాశం ఉంది. మెగాస్టార్ – అనిల్ రావిపూడి సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అంటే 2025 చివరి నాటికి షూటింగ్ పూర్తవ్వాల్సి ఉంటుంది. సినిమా షూటింగ్ పూర్తి కాకముందే ఆల్బమ్ రెడీ అవ్వడం అనేది ఇండస్ట్రీలో చాలా అరుదుగా జరిగే విషయం.



ఫరియా అబ్దుల్లా అద్భుతమైన నీలిరంగు చీరలో..

# సెట్లో రాజమౌళి కొత్త రూల్‌కి మైండ్ బ్లాక్



సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి భారీ పాన్ ఇండియన్ సినిమాని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా( %యూవీదీ%29) సెట్స్ నుంచి లీకులు కలవరపెడుతున్నాయి. వాటిని ఆపేందుకు జక్కన్న చాలా తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఏదో ఒక మూల నుంచి లీకుల బెడద తప్పడం లేదు. ఇటీవల ఒరిస్సా కోరాపూట్ లో షూట్ లొకేషన్ నుంచి కొన్ని లీక్డ్ ఫోటోలు, వీడియో రిలీజవ్వడం కలవరపాటుకు గురి చేసింది. మహేష్ లుక్ ఎలా ఉందో లీకవ్వడంతో ఈ ఘటనపై రాజమౌళి టీమ్ ఆందోళన చెందింది.ఇలాంటి కనికరం లేని లీకుల తర్వాత సెట్స్ లో సిబ్బందిపై జక్కన్న ఆంక్షలు మరింత తీవ్రతరమయ్యాయి. సహజంగానే కఠినంగా ఉండే రాజమౌళి ఇప్పుడు మరింత సీరియస్ గా మారారట. సెట్ నుంచి ఎలాంటి లీకులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. నటీనటులు, సిబ్బంది నుంచి సెల్ ఫోన్లు లాక్కున్న తర్వాతే వారిని సెట్లోకి పంపుతున్నారు. అంతేకాదు ఇప్పుడు జక్కన్న మరో కొత్త రూల్ ని పాస్ చేసాడు. దాని ప్రకారం నటీనటుల వ్యక్తిగత స్టాఫ్ ఒకరిద్దరికి మించి సెట్లోకి ప్రవేశం లేదు.నిజానికి మహేష్, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్లకు ఒక్కొక్కరికి 8-10 మంది స్టాఫ్ నిరంతరం అందుబాటులో ఉండి పని చేస్తుంటారు. అలాంటిది ఇప్పుడు కేవలం ఇద్దరు వ్యక్తిగత సిబ్బందికి మాత్రమే అనుమతి లభిస్తోందట. వందశాతం కంఫర్ట్ కోసం లక్షల్లో జీతాలిచ్చి సిబ్బందిని నియమించుకునే ఇలాంటి పెద్ద స్టార్లకు నిజంగా జక్కన్న కొత్త రూల్ చాలా ఇబ్బందికరంగా మారిందని గుసగుస వినిపిస్తోంది. కానీ ఈసారికి తప్పదు. అలాగే సెట్స్ లో ప్లాస్టిక్ ని నిషేధించి పర్యావరణ సహితంగా షూటింగులు పూర్తి చేయాలనే ఆదర్శవంతమైన ఆలోచనతోను జక్కన్న అందరి మెప్పును పొందుతున్నారు. ఫారెస్ట్ అడ్వెంచర్ నేపథ్యంలోని ఈ భారీ చిత్రాన్ని ఇండియానా జోన్స్ లైన్ లో రూపొందిస్తున్నట్టు రచయిత విజయేంద్ర ప్రసాద్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు దట్టమైన అడవుల్లో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు.